# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము

## సంక్షిప్త సమాచారము





ఉద్యాన కళాశాల
వెంకటరామన్నగూడెం



ఉద్యాన కళాశాల
రాజేంద్రనగర్

ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యాన పంటలు వాణిజ్య పంటలుగా సాగు చేయబడుచు కొన్ని మిలియన్ల రైతులకు జీవనోపాది కలిగిస్తున్నాయి. రాష్ట్ర జి.డి.పి. లో ఉద్యాన పంటలు 4 శాతం భాగస్వామ్యములో ఉన్నవి. రాష్ట్రంలో మొత్తము సాగు భూమి విస్తీర్ణములో ఉద్యాన పంటలు 13 శాతం ఉన్నవి. సుమారు 16 లక్షల హెక్టారులలో ఉద్యాన పంటలు సాగు చేయబడుతు యేడాదికి 118 లక్షల టన్నుల ఉత్పత్తినిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోయున్న వివిధ భౌగోళిక పరిస్థితులు, వివిధ వ్యవసాయ-వాతావరణ మండలాలు (Agro-climatic zones) మరియు సాగునీటి వ్యవస్థ, రాష్ట్రంలో ఉద్యాన పంటలు సాగు చేయుటకు మరియు అధిక ఉత్పత్తులు సాధించుటకు అనుకూలము. ఆంధ్రప్రదేశ్‌లో సాగు చేసే పంటలలో పండ్లు (6.55 లక్షల హెక్టార్ల విస్తీర్ణములో 75.80 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి), కూరగాయలు (2.25 లక్షల హెక్టార్ల విస్తీర్ణములో 26.91 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి), తోట పంటలు (2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణములో 2.07 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి), మరియు సుగంధ ద్రవ్యాలు (3.67 లక్షల విస్తీర్ణములో 5.87 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి) ముఖ్యమైనవి. వీటితో పాటు మన రాష్ట్రంలో పూల మొక్కలు, దుంపలు, ఔషధ మరియు సుగంధ పంటలు కూడ గణనీయముగ సాగులో ఉన్నవి. మామిడి, మిరప, పసుపు, బత్తాయి మరియు బొప్పాయి ఉత్పత్తులలో ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటి స్థానములో ఉన్నది. రాష్ట్రంలోని పండ్ల తోటలలో మామిడి, బత్తాయి మరియు అరటి ప్రధాన పంటలుగా ఉండి మొత్తము విస్తీర్ణములో 86 శాతంలో ఉండి మొత్తము ఉత్పత్తిలో 77 శాతం కలిగి ఉన్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో సాగు చేసే కూరగాయలలో టొమాటొ, వంగ మరియు బెండ ప్రధానమైనవి. సుగంధ ద్రవ్య పంటలైన మిరప, పసుపు విస్తీర్ణంలోను, ఉత్పత్తిలోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. గులాబి, మల్లె, కనకాంబరం, బంతి (Marigold) చామంతి (Chrysanthemum), నేలసంపంగి మొదలైనవి రాష్ట్రములో ప్రధానముగ సాగు చేయు పూలమొక్కలు.

ప్రస్తుత తరుణంలో వస్తున్న వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, ఉష్ణోగ్రతల పెరుగుదల, సహజ వనరుల (నీరు) తగ్గుదల మరియు భూసార క్షీణత మొదలైన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటలపై చేపట్టవలసిన పరిశోధనలు, ఉద్యాన పంటల ప్రాముఖ్యత మరియు అభివృద్ధి అవకాశములు గుర్తించి 26 జూన్ 2007లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము "ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయము" ను స్థాపించారు. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయము భారతదేశంలో రెండవది. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము నుండి ఉద్యాన

Dr YSRHU

మరియు అనుబంధ విభాగముల యొక్క కార్యాలయములు, పరిశోధన స్థానములు మరియు సిబ్బందిని 01.04.2008 నుండి ఈ ఉద్యాన విశ్వవిద్యాలయమునకు అప్పగించారు. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయము పశ్చిమ గోదావరి జిల్లా, వెంకటరామన్నగూడెంలో 10.05.2008 నుండి స్వయం ప్రతిపత్తితో పనిచేయుట ప్రారంభించబడినది. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయం పేరును డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయముగా 1.8.2011 నుండి మార్చబడినది. ఈ విశ్వవిద్యాలయములో ఉద్యాన మరియు సంబంధిత అంశాలపై విద్య, పరిశోధన మరియు విస్తరణ ముఖ్య ఉద్దేశ్యములుగా ఉన్నవి. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయము పరిధిలో నాలుగు ఉద్యాన కళాశాలలు, ఐదు పాలిటెక్నిక్ కళాశాలలు, మూడు కృషి విజ్ఞాన కేంద్రాలు మరియు 27 పరిశోధనా స్థానాలు ఉన్నాయి.

## ఉద్యాన విశ్వవిద్యాలయము లక్ష్యములు

- ఉద్యాన శాస్త్రములో విద్య, పరిశోధన, విస్తరణ, కార్యక్రమములు.
- సరియైన విద్యా విధానము ద్వారా మానవ వనరుల అభివృద్ధి.
- ప్రతి ప్రాంతమునకు సరిపడు పరిశోధనలు చేపట్టుట.
- వ్యవసాయదారులకు లాభం చేకూర్చుటకు, ఉద్యాన మరియు అనుబంధ శాఖలు, ఎన్.జీ.ఒ. మరియు దానిపై ఆధారపడిన వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేయడానికి విస్తరణ కార్యక్రమాలు చేపట్టుట.
- స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ మరియు సంబంధిత ఉత్పత్తి మరియు ప్రోసెసింగ్ పరిశ్రమలను ఈ విశ్వవిద్యాలయమునకు అనుసంధానము చేయు కార్యక్రమములు వున్నవి.

## విద్యా విధానము

ఉద్యాన శాస్త్రము నందు నాణ్యత గల విద్య మరియు శిక్షణ విద్యార్థులకు కలుగచేసి, వారిని సుశిక్షితులుగా తయారుచేయుట ఈ విశ్వవిద్యాలయము యొక్క ప్రధాన లక్ష్యం. ఉద్యాన శాస్త్రములో బి.ఎస్.సి.(ఆనర్స్) హార్టికల్చర్, ఎమ్.ఎస్.సి. (హార్టికల్చర్) లో 1) ఫ్రూట్స్ సైన్స్, 2) వెజిటెబుల్ సైన్స్, 3) ఫ్లోరికల్చర్ & లాండ్ స్కేప్ ఆర్కిటెక్చర్, 4) స్పైసెస్, ప్లాంటేషన్, మెడిసినల్ & ఆరోమేటిక్ క్రాప్స్ మరియు పిహెచ్.డి. హార్టికల్చర్ కోర్సులు కలవు. హార్టికల్చర్‌లో డిప్లొమా స్థాయిలో ఐదు పాలిటెక్నిక్ కళాశాలలు కలవు.

## ఉద్యాన కాలేజీలు

1. ఉద్యాన కళాశాల, అనంతరాజుపేట, కడప జిల్లా
2. ఉద్యాన కళాశాల, మోజర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
3. ఉద్యాన కళాశాల, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా
4. ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా

## ఉద్యాన కాలేజీలలో బోధన విభాగాలు

1. పండ్ల శాస్త్రం
2. కూరగాయల శాస్త్రం
3. పూల మొక్కల పెంపకము మరియు ల్యాండ్‌స్కేపింగ్
4. పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ
5. సుగంధ ద్రవ్య మరియు తోట పంటలు
6. కీటక శాస్త్రము
7. తెగుళ్ళ శాస్త్రము
8. జెనిటిక్స్ మరియు ప్లాంట్ బ్రీడింగ్
9. ఆగ్రోనమీ మరియు సాయిల్ సైన్స్
10. ఫిజియోలజీ, బయోకెమిస్ట్రీ మరియు మైక్రోబయోలజీ
11. విస్తరణ, ఆర్ధికశాస్త్రం మరియు సోషల్ సైన్స్
12. ఇంజనీరింగ్ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్

బి.యస్.సి. (ఆనర్స్) హార్టికల్చర్ నాలుగు సంవత్సరాల విద్యలో విద్యార్థులు 165 క్రెడిట్స్‌తో కూడియున్న 52 కోర్సులను ఆరు సెమిష్టరులలో పూర్తి చేయవలయును. మిగతా 7, 8 సెమిష్టరులలో (14 వారముల చొప్పున) “ప్రత్యేక ఉద్యాన విషయ గ్రామీణ శిక్షణ కార్యక్రమము” (Hands on Training) ను పూర్తి చేయవలెను.

## ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలు (2 సం॥ల ఉద్యాన డిప్లొమా కోర్స్)

1. ఉద్యాన పాలిటెక్నిక్, రామచంద్రపురం, తూర్పు గోదావరి జిల్లా
2. ఉద్యాన పాలిటెక్నిక్, ధస్నాపూర్, అదిలాబాద్ జిల్లా
3. ఉద్యాన పాలిటెక్నిక్, రాంగిరి ఖిల్లా, కమాన్‌పూర్, కరీంనగర్ జిల్లా
4. ఉద్యాన పాలిటెక్నిక్, మడకశిర, అనంతపురం జిల్లా
5. ఉద్యాన పాలిటెక్నిక్, కలికిరి, చిత్తూరు జిల్లా

Dr YSRHU

## పరిశోధన

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ వ్యవసాయ వాతావరణ మండలంలో 27 పరిశోధనా స్థానములలో ఈ విశ్వవిద్యాలయము ప్రాధమిక ఆచరణ మరియు ప్రాంతీయ / ప్రదేశములలో ప్రత్యేకమైన మరియు సత్వరముగా అవసరమైన పరిశోధనలను చేపట్టడం, ఉద్యాన వన పంటల యొక్క సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది. ప్రణాళికేతర ప్రాజెక్టులు, విశ్వవిద్యాలయ ప్రాజెక్టులు, ఎ.ఐ.సి.ఆర్.పి. క్రింద వచ్చు ఐ.సి.ఎ.ఆర్. ప్లాన్ ప్రాజెక్టులు మరియు రాష్ట్ర హార్టికల్చర్ మిషన్ ప్రాజెక్టులు పరిశోధనాంశములు చేబడతారు.

### పరిశోధనా ప్రణాళిక ముఖ్య అంశాలు

- ఉద్యాన ఉత్పత్తిని పెంచుట.
- సజీవ (biotic) మరియు అజీవ (abiotic) సమస్యలలో కూడ ఉద్యాన ఉత్పత్తులు తగ్గకుండ చూచుట.
- పోషక విలువలు అభివృద్ధి చేయుట మరియు ఆహార భద్రత.
- వాతావరణ భద్రత.
- వ్యవసాయదారులకు ఎక్కువ లాభములు చేకూరు విధానాలు.
- ఎగుమతిని పెంచుట.
- పంట కోసిన తరువాత వచ్చే నష్టాలను తగ్గించుట.
- ప్రోసెసింగ్ మరియు ఉత్పత్తులు పెంచుట.

## పరిశోధనా స్థానములు

1. ఉద్యాన పరిశోధనా స్థానం, చింతపల్లి, విశాఖపట్నం జిల్లా
2. ఉద్యాన పరిశోధనా స్థానం, పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా
3. ఉద్యాన పరిశోధనా స్థానం, పందిరిమామిడి, తూర్పు గోదావరి జిల్లా
4. ఉద్యాన పరిశోధనా స్థానం, అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా
5. ఉద్యాన పరిశోధనా స్థానం, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా
6. ఏఐసిఆర్‌పి ఆన్ ట్రాపికల్ ఫ్రూట్స్, వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా
7. ఏఐసిఆర్‌పి ఆన్ యమ్ఏపి & తమలపాకు పరిశోధనా స్థానం, వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా
8. ఉద్యాన పరిశోధనా స్థానం, విజయరాయ్, పశ్చిమ గోదావరి జిల్లా
9. మామిడి పరిశోధనా స్థానం, నూజివీడు, కృష్ణా జిల్లా
10. ఉద్యాన పరిశోధనా స్థానం, లామ్, గుంటూరు జిల్లా
11. ఉద్యాన పరిశోధనా స్థానం (జీడిమామిడి), బాపట్ల, గుంటూరు జిల్లా
12. ఉద్యాన పరిశోధనా స్థానం, దర్శి, ప్రకాశం జిల్లా

13. ఉద్యాన పరిశోధనా స్థానం, అదిలాబాద్, అదిలాబాద్ జిల్లా
14. ఉద్యాన పరిశోధనా స్థానం, అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా
15. పసుపు పరిశోధనా స్థానం, కమ్మరపల్లి, అదిలాబాద్ జిల్లా
16. ఉద్యాన పరిశోధనా స్థానం, మల్లేపల్లి, నల్గొండ జిల్లా
17. జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధనా స్థానం, మల్యాల్, వరంగల్ జిల్లా
18. ఎ.ఐ.సి.ఆర్.పి. ఫ్లోరికల్చర్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా
19. ద్రాక్ష పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా
20. ఔషధాల తోట, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా
21. కూరగాయల పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా
22. ఉద్యాన ఫల పరిశోధనా స్థానం, సంగారెడ్డి, మెదక్ జిల్లా
23. ఉద్యాన పరిశోధనా స్థానం, అనంతపూర్, అనంతపురం జిల్లా
24. ఉద్యాన కళాశాల మరియు పరిశోధనా స్థానం, అనంతరాజుపేట, కడప జిల్లా
25. ఉద్యాన పరిశోధనా స్థానం, మహానంది, కర్నూలు జిల్లా.
26. నిమ్మ పరిశోధనా స్థానం, పెట్లూరు, నెల్లూరు జిల్లా
27. చీని నిమ్మ పరిశోధనా స్థానం, తిరుపతి, చిత్తూరు జిల్లా

## ఆ) ఉద్యాన పంటల సాంకేతిక విషయముల పై సాధించిన పరిశోధన ప్రగతి

- మామిడిని అధిక సాంద్రతలో సాగు చేయుటకు 'మంజీర' రకము అనుకూలము.
- మామిడి రకాలను ఎక్కువగా మరియు వేగముగా వృద్ధి చేయుటకు 'విడదీసి అంటు కట్టు పద్ధతి' (Detached scion technique)ని స్థిరీకరించారు.
- జామను వ్యాపార పరంగా పెంపొందించుటకు 'కుండ పొర పొదిగిన' (Embedded pot layering) విధానాన్ని స్థిరీకరించారు.
- బిందు సేద్యము ద్వారా "నిమ్మ జాతి" మొక్కల పెంపకం.
- కస్సావా (cassava)ను నాటుటకు ముందు నిలువుగా నిల్వ ఉంచిన మొలక శాతము పెరుగుతుంది.
- మామిడిలో అకాల పండ్ల ఉత్పత్తి, పూతను నిర్ధేశించుట, చెట్టు పెరుగుదల, వయస్సు మీరిన చెట్లను పునరుద్ధరించుట మొదలైన అంశాలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరిచారు.
- అరటిలో, అధిక సాంద్రతలో పిలకలు నాటుట, పంటల సరళి, బిందు సేద్యము, బిందు సేద్యము ద్వారా ఎరువులు అందించుట (Fertigation) మొదలైన సాంకేతిక విషయములు స్థిరీకరించారు.
- అరటిలో టిష్యూకల్చర్ మొక్కల అభివృద్ధి.
- సేంద్రియ సాగుతో అరటి పెంపకము.
- ఔషధ మొక్కలైన కోలియస్, అశ్వగంధ మరియు గ్లోరియోసాల యాజమాన్య పద్ధతుల స్థిరీకరణ.

Dr YSRHU

# పరిశోధన ప్రగతి

## అ) విడుదల రకాలు (పంట వారిగా)

| | | |
|---|---|---|
| మామిడి |  | మంజీర, కె.యమ్.హెచ్-1, నీలేషాన్, నీలుద్దీన్, నీల్‌గోవా, స్వర్ణ జహంఘీర్, ఎ.యు. రుమాని |
| నిమ్మ |  | బాలాజీ |
| అరటి |  | కొవ్వూరు బొంత |
| జామ |  | సఫేద్ జామ, కోహిర్ సఫేదా |
| కంద |  | గజేంద్ర |
| చామదుంప |  | శతముఖి మరియు భావపురి |
| చిలగడదుంప |  | సామ్రాట్, కిరణ్, ఆర్.ఎన్.యస్.పి-1 |
| కొబ్బరి |  | గోదావరి గంగ, డబుల్ సెంచరీ, గౌతమి గంగ, కేరా బస్తర్ మరియు కల్ప ప్రతిభ |
| జీడిమామిడి |  | బి.పి.పి-1, బి.పి.పి-2, బి.పి.పి-3, బి.పి.పి-4, బి.పి.పి-5, బి.పి.పి-6, బి.పి.పి-8, బి.పి.పి-9 |
| వంగ |  | భాగ్యమతి, గులాబి మరియు శ్యామల |
| బెండ |  | జనార్ధన్ |
| బూడిద గుమ్మడి |  | శక్తి |

Dr YSRHU

# పరిశోధన ప్రగతి

| | | |
|---|---|---|
| పొట్లకాయ |  | శ్వేత |
| చిక్కుడు |  | ఆర్.ఎన్.డి-1 |
| కూర దోస |  | ఆర్.ఎన్.ఎస్.ఎమ్-1, ఆర్.ఎన్.ఎస్.ఎమ్-2, ఆర్.ఎన్.ఎస్.ఎమ్-3, |
| తోటకూర |  | ఆర్.ఎన్.ఎ-1 |
| గుమ్మడి కాయ |  | ఎ.పి.ఆర్-1 |
| టమోటో |  | ఆర్.ఎన్.టి.హెచ్-1 |
| మిరప |  | జి1, జి2, జి3, జి4 (భాగ్యలక్ష్మి), జి5 (ఆంధ్రజ్యోతి), సి.ఎ.-960 (సింధూర్), ఎల్.సి.ఎ-200 (కిరణ్), ఎల్.సి.ఎ-1068 (అపర్ణ), ఎల్.సి.ఎ-235 (భాస్కర్), ఎల్.సి.ఎ-206 (ప్రకాష్), ఎల్.సి.ఎ-305 (లాం 305), ఎల్.సి.ఎ-334 (లామ్ 334) ఎల్.సి.ఎ-353 |
| కొత్తిమీర |  | సింధు, సాధన, స్వాతి మరియు సుధ, ఎపిహెచ్‌యు-ధనియా-1 |
| జిలకర్ర (ఫెన్నల్) |  | లామ్ సెలక్షన్-1, లామ్ సెలక్షన్-2 |
| మెంతులు (ఫెనుగ్రీక్) |  | లామ్ సెలక్షన్-1 |
| ఆజోవన్ |  | లామ్ సెలక్షన్-1 |
| పసుపు |  | కె.టి.యస్-3 (సి.వి 21ఎ) |

Dr YSRHU

Dr YSRHU



మంజీర



నీలేషాన్



నీల్‌గోవా



స్వర్ణ జహంగీర్



బాలాజీ నిమ్మ



కొవ్వూరు బొంత



కోహిర్ సఫేద



సఫేద్ జాం



గోదావరి గంగ



డబుల్ సెంచరీ



గౌతమి గంగ



గజేంద్ర



బూడిద గుమ్మడి శక్తి



ఎల్.సి.ఎ334



సుధ



కె.టి.ఎస్3 (సి.వి 21ఎ)

Dr YSRHU

- బొప్పాయి, పసుపు మరియు తమలపాకు తోటలలో ఎరువులుతో కూడిన నీటి యాజమాన్య పద్ధతిల స్థిరీకరణ.
- జీడి మామిడిలో నిర్దేశిత తలకట్టు విధానము (Top working) మరియు అధిక దిగుబడి రకాలలో అంటుకట్టు విధానములను స్థిరీకరించారు.
- కట్ ఫ్లవర్స్ (Cut flowers) ఎక్కువ రోజులు నిలువ ఉండు విధానాలు స్థిరీకరించారు.
- ఉద్యాన పంటల ఉత్పత్తిని పెంచుటకు ప్రాంతాలకు తగిన సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరిచారు.
- బత్తాయిలో తెగుళ్ళను అరికట్టుటకు 'రంగపూర్ నిమ్మ' ను తల్లి మొక్కగా ఉపయోగించి అంటు కట్టడం శ్రేష్టము అని నిర్ధారించారు.
- సాత్‌గుడి బత్తాయి రకానికి ఎరువుల యాజమాన్యం నిర్ధారించారు.
- మిరపను వర్షాధార పంటగా మరియు సాగు నీరు పంటగ పండించుటకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచారు.
- గింజ సుగంధ ద్రవ్యాలు (Grain spices) ఉత్పత్తికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచారు.

## ఇ) పురుగుల - తెగుళ్ళ యాజమాన్యములో పరిశోధన ప్రగతి

- అరటిలో పనామా ఎండు తెగులు (Panama wilt) ను తట్టుకొను రకాలు ఎఫ్.హెచ్.ఐ.ఎ. (టెట్రా ప్లాయిడ్ సంకర రకము), యాంగాంబి కె.ఎమ్-5 రకాలను రూపొందించారు.
- నిమ్మలో గజ్జి తెగులును తట్టుకొను 'బాలాజీ' అను రకమును రూపొందించారు.
- బత్తాయిలో ఎండు తెగులును తుట్టుకొనే ఆర్.జి.పి.యల్ బ్రెజిల్ మరియు ఆర్.జి.పి.యల్ టెక్సాస్ రకాలను రూపకల్పన చేశారు. ఈ రకాలను తల్లి మొక్కలుగా వాడి అంట్లు కట్టుకోవచ్చును.
- అరటిలో బ్రాక్ట్ వైరస్ మరియు కొబ్బరిలో గానోడెర్మా తెగులును గుర్తించుటకు ఎలైసా (ELISA) విధానాన్ని స్థిరీకరించారు.
- కొబ్బరిని ఆశించు నల్ల ముట్టె పురుగు, కొమ్ము పురుగు, ఎర్ర ముక్కు పురుగు, ఇరియోఫిడ్ నల్లి పురుగులను నివారించుటకు సమగ్ర యాజమాన్య పద్ధతులను రూపొందించారు.
- కొబ్బరిని ఆశించు గానోడెర్మా తెగులు (ఎర్ర లక్క తెగులు), నల్ల మచ్చ తెగులు, మొవ్వ కుళ్ళు మరియు కాయ కుళ్ళు తెగుళ్ళ నివారణకు జీవనియంత్రణ పద్ధతులతో కూడిన సమగ్ర యాజమాన్య పద్ధతులను రూపొందించారు.
- కొబ్బరిని ఆశించు గానోడెర్మా తెగులు నివారణకు సంవత్సరమునకు ఒకసారి ట్రైకోడెర్మా విరిడి పొడిని (50 గ్రాములు) 5 కేజీల వేపపిండితో కలిపి మొక్క చుట్టు పాదులో వేయడం వలన ఈ తెగులును పూర్తిగా అరికట్ట వచ్చునని నిర్ధారించారు.
- మామిడిలో కాయ తొలుచు పురుగు మరియు కొబ్బరిలో ఆకు తేలును లైట్ ట్రాప్స్ ద్వారా యాంత్రిక నివారణ పద్ధతిని రూపొందించారు.
- సమగ్ర తెగుళ్ల నివారణ పద్ధతి ద్వారా దానిమ్మలో ఎండు తెగులు నివారణ.
- సమగ్ర తెగుళ్ల నివారణ పద్ధతి ద్వారా మరియు జీవ నియంత్రణ కారకాల ద్వారా కందలో తెగుళ్ల నివారణ.

- నిమ్మలో ఎల్లోమొసాయిక్ మరియు గ్రీనింగ్ తెగుళ్ళను కలుగ చేయు సూక్ష్మ జీవుల యొక్క జీవశక్తిని (DNA) వేరు చేయు ప్రక్రియను కనుగొన్నారు.
- నిమ్మలో తెగుళ్ళను గుర్తించుటకు డాక్-ఎలైసా, డాస్-ఎలైసా, డాట్ బ్లాట్ ఎలైసా మొదలగు అత్యుత్తమ విధానాలను రూపొందించారు.
- నిమ్మలో బాక్టీరియా గజ్జి తెగులు, ఆకుతొలుచు పురుగు (Leaf minor), కొమ్మ ఎండుతెగులు నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులను రూపొందించారు.
- మిరపలో పురుగులు మరియు తెగుళ్ళ నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులను రూపొందించారు.

## ఈ) పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ (ఉద్యాన పంటల కోత తరువాత పాటించవలసిన సాంకేతిక విషయాలు) పరిశోధన ప్రగతి

- కొబ్బరి నుండి కొబ్బరి చిప్స్‌ను తయారు చేయు విధానము రూపొందించారు.
- కొబ్బరి పొట్టును మరియు కొబ్బరి నీరు త్రాగేసిన కొబ్బరి బొండాలను సూక్ష్మజీవులు ఉపయోగించి ఎరువుగా మార్చే ప్రక్రియను రూపొందించారు.
- బంగినపల్లి మామిడిపళ్ళు కోత తర్వాత 35 రోజులు వరకు నిల్వ ఉంచే పద్ధతిని స్థిరీకరించారు.
- మామిడి రకాలైన బంగినపల్లి, సువర్ణరేఖ, తోతాపురి మరియు దశేహరి రకాలను నిల్వ వుంచుటకు ఐనీకరణ మోతాదును స్థిరీకరించారు.
- మిరప కాయలను సమర్థవంతముగ ఎండబెట్టుటకు సూర్యరశ్మితో పనిచేసే 'పాలిహౌస్ సోలార్ డ్రైయర్' ను ఐ.టి.సి. వారి సహకారంతో రూపొందించారు.

## సహకార సమన్వయ పరిశోధనలు

ఈ ఉద్యాన విశ్వవిద్యాలయములో ఇతర ఐ.సి.ఎ.ఆర్ (ICAR) రాష్ట్ర ఉద్యాన మిషన్ (State Horticultural Mission) జాతీయ ఉద్యాన బోర్డ్ (National Horticultural Board)ల సహకారముతో ఉద్యాన పంటలో జాతీయ సమస్యలపై పరిశోధనలు చేపట్టుచున్నారు.

## విస్తరణ కార్యక్రమములు

- ఈ ఉద్యాన విశ్వవిద్యాలయములో 3 కృషి విజ్ఞాన కేంద్రములు 1) పందిరిమామిడి (తూర్పు గోదావరి జిల్లా), వెంకటరామన్నగూడెం (పశ్చిమ గోదావరి జిల్లా) మరియు రామగిరి ఖిల్లా (కరింనగర్ జిల్లా) లలో ఏర్పాటు చేయడమైనది
- ఉద్యాన (హార్టికల్చర్) విస్తరణ కార్యక్రమాలు, పల్లె, పట్టణాలలో ఉండే యువతకు హార్టికల్చర్ మరియు సంబంధిత విషయాలలో శిక్షణ ఇచ్చుట.
- సాంకేతిక విజ్ఞానాన్ని అవగాహన చేయుట.
- ఆదర్శ రైతులను ఎన్నుకుని శిక్షణ ఇచ్చుట.
- కిసాన్ మేళాలు, ఎగ్జిబిషన్స్ మరియు రైతు సదస్సులు ఏర్పాటు చేయుట.
- ఉద్యాన పరిశోధనా సలహా కేంద్రాలు ఏర్పాటు చేయుట.
- దూరవాణి, దూరదర్శన్‌ల ద్వారా విస్తరణ కార్యక్రమ వివరాలను తెలియజేయుట.
- రైతుల పొలాల్లో సాంకేతిక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయుట.



Dr YSRHU

## ఉద్యాన విశ్వవిద్యాలయ కాలేజీలు మరియు హాస్టల్స్ నిర్మాణ విషయములు

2008-09 నుండి 2010-11 విద్యా సంవత్సరంలో డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము ఈ క్రింది నిర్మాణాలను చేపట్టింది.

- విశ్వవిద్యాలయ ప్రధాన కేంద్రమయిన వెంకటరామన్నగూడెంలో పరిపాలనా భవనము, ఉద్యాన కళాశాల భవనము, బాలుర వసతి గృహము, బాలికల వసతి గృహము మరియు అంతర్జాతీయ వసతి గృహము నిర్మించారు.
- ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ నందు కళాశాల భవనము, బాలుర వసతి గృహము, బాలికల వసతి గృహము నిర్మించారు.
- ఉద్యాన కళాశాల మోజర్ల నందు కళాశాల భవనము, బాలుర వసతి గృహము, బాలికల వసతి గృహము నిర్మించారు.
- ఉద్యాన కళాశాల అనంతరాజుపేట నందు కళాశాల భవనము, బాలుర వసతి గృహము, బాలికల వసతి గృహము నిర్మించారు.
- ఉద్యాన పాలెటెక్నిక్ మడకశిర నందు కళాశాల భవనము, బాలుర వసతి గృహము, బాలికల వసతి గృహము నిర్మించారు.


ప్రచురణ

**డా॥ సి.వి.యస్.కె.శర్మ,** ఐ.ఎ.యస్.

అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమీషనర్ & ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ & ఉపకులపతి ఇన్‌చార్జ్

**డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము**

**పరిపాలన కార్యాలయము**

పోస్టు బాక్స్ నెం.7, వెంకటరామన్నగూడెం-534 101, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఫోన్: 08818-284312, ఫాక్స్: 08818-284223

EPABX: 08818-284311, Email: vc@aphu.edu.in, URL: www.aphu.edu.in

సంకలనము

**డా॥ బి.శ్రీనివాసులు**
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ & డైరక్టర్ ఆఫ్ రిసర్చ్ ఇన్‌చార్జ్

**శ్రీ పి.ఆర్.పి.రాజు**
ఎస్టేట్ ఆఫీసర్

**శ్రీ కె.రత్నకిషోర్ బాబు**
పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
సెల్ : 9000993344

**డా॥ కె.హరిబాబు**
డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ & డీన్ ఆఫ్ హార్టికల్చర్ ఇన్‌చార్జ్

**డా॥ యమ్.రాజశేఖర్**
టెక్నికల్ ఆఫీసర్ టు డైరక్టర్ ఆఫ్ రిసర్చ్

**డా॥ బి. ప్రసన్న కుమార్**
టెక్నికల్ ఆఫీసర్ టు డీన్ ఆఫ్ హార్టికల్చర్



ఉద్యాన కళాశాల
మోజర్ల



ఉద్యాన కళాశాల
అనంతరాజపేట


ADMINISTRATIVE BLOCK